## ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



# హస్తం వస్తే చస్తం..

### ఆ చీకటి రోజులు మర్చిపోలేం

- కాంగ్రెస్ పాలనలో కరెంటు కటకటతో ఇబ్బందులు పడ్డాం
- మూడు గంటల కరెంటుతో పంటలు ఎండి అప్పుల పాలైనం
- పట్వారీ వ్యవస్థతో ఆగమైనం
- రైతులను ముంచిందే కాంగ్రెసోళ్లు..
- కొత్తపాట పాడితే నమ్మేది లేదు
- బీఆర్ఎస్ పాలనలోనే సవ్యంగా కరెంటు
- సీఎం కేసీఆర్‌తోనే రాజులమయ్యామని రైతుల హర్షం



## లంచాల బాధ పోయింది..

రుద్రూర్: అప్పట్ల భూమి అమ్మినా, కొన్నా పట్వారీలు, రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగి తిరిగి చెప్పులు అరిగిపోతుండె. పది.. ఇరవై మందిని వెంటేసుకొని వారం రోజులు తిరిగేదాకా పాట్టా కాకుండే. రేపు రా.. మాపు రా.. అని చుట్టూ తిప్పుకుంటూ... బాగా సతాయిస్తుండె. దళారులు, పట్వారీలు మస్తు లంచం తీసుకుంటుండె. ధరణితో అలాంటి కాలం పోయింది. ఇప్పుడు దర్జాగా తహసీల్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ చేస్తున్నరు.

**-కోడె సుభాష్, రైతు, రుద్రూర్**



## ధరణిని తీసేస్తే మన భూములన్నీ ఆగమైతై..

ధరణిని తీసేస్తా అనే కాంగ్రెస్ నాయకులకు వ్యవసాయంమీద కొంచమైనా అవగాహన ఉందా? ధరణి పోతే భూమి వివరాల కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన పని ఉంటుంది. ఇప్పుడు ఇంటినుంచే భూమి వివరాలను ధరణి ద్వారా తెలుసుకుంటున్నాం. ఇదంతా కేసీఆర్ సార్ పుణ్యమే. రైతులను ఆగం పట్టించడానికే కాంగ్రెసోల్లు నాటకాలు ఆడుతున్నారు.

**-కుర్మ రాజు, రైతు, చిక్కడ్‌పల్లి, రుద్రూర్ మండలం**



## పల్లెల్లో పెత్తందార్ల కాలం పోయింది...

కాంగ్రెస్ పాలన ఉన్నపుడు పల్లెల్లో మొత్తం పటేండ్లు, పట్వారీలదే పెత్తనం ఉంటుండె. బెత్తెడు జాగ అమ్మాలన్నా, కొనాలన్నా వాళ్లు చెప్పినట్టే వినాల్సి ఉండేది. లేకపోతే పట్టా చేయకపోయేది. మస్తు సతాయిస్తుండె. ఎదురు మాట్లాడితే.. నీకు భూమే లేదంటుండె. ఎందుకుంటే రికార్డులన్నీ వాళ్ల చేతుల్లోనే ఉంటుండె. సీఎం కేసీఆర్ పుణ్యమా అని.. ఇప్పుడు ఆ కాలం పోయింది. అన్ని భూములను కంప్యూటర్లకు ఎక్కిచ్చిండ్రు. కబ్జా చెయ్యాలంటే ఎవడి తరం కాదు. గంట లోపట భూమి రిజిస్ట్రేషన్ అయిపోతున్నది.

**-పుర్గయ్య, రైతు, అంబం, రుద్రూర్ మండలం**

## ధరణి లేకముందు పట్వారీల సుట్టూ తిరుగుడు ఉంటుండె..

చందూర్: గీ ధరణి లేకముందు పట్టా జేసుకోవాలన్నా.. భూమి అమ్మాలన్నా మస్తు బాధ అయితుండె. పట్వారీలు, దళార్లు, ఆఫీసర్లు మస్తు తిప్పిస్తుండ్రి. కేసీఆర్ సర్కారు ధరణి పెట్టినంక మొత్తం మారిపోయింది. మేము భూమి కొన్నప్పుడు రిజిస్ట్రేషన్ కోసం మీ సేవ కేంద్రానికి పోయి దరఖాస్తు పెట్టుకున్నం. తెల్లారే తాశిల్ ఆఫీస్‌కు పిలిపించిండ్రు. అక్కడ అర్ధగంటలో పని పూర్తిచేసింద్రు. నా పాత పట్టా పాస్ పుస్తకంలో కండ్ల ముంగటనే కొత్త భూమిని ఎక్కిచ్చి ఇచ్చింద్రు. చాలా అనందం అనిపించింది.

**-కేతావత్ పరశురాం, మేడ్‌పల్లి, చందూర్ మండలం**



## అల్కగ భూమి పట్టా అయితున్నది..

కాంగ్రెస్ వస్తే ధరణిని తీసేస్తమంటున్నరు. రేవంత్‌రెడ్డి మాటలింటే గుండెల రాయి వడ్డంత పనైంది. ధరణి రాకముందు మేం పట్టా జేసుకునేటందుకు మస్తు తిరిగినం. సర్వే నంబర్ లేకపోతే మ్యుటేషన్ కోసం పట్వారీకి లంచం ఇచ్చి.. ఆయన సుట్టూ యాడాది తిరిగినం. మళ్లా బోధన్ రిజిష్టర్ ఆఫీస్‌కు పొద్దూ మాపూ నాల్గు దినాలు పోయినం. గప్పుడు పని అయ్యింది. ఇప్పడైతే అల్కగ పట్టా చేస్తుంద్రు. మనకు ఎప్పుడు తీరిక ఉంటే అప్పుడు తారీఖ్ ఇస్తరు. మండల్ ఆఫీస్‌కు పోతే సాలు.. నిమిషాలల్ల పని చేసి ఇంటికి పంపిస్తున్నరు.

**-కేతావత్ గణేశ్, మేడ్‌పల్లి, చందూర్ మండలం**



## భూములను కిందమీద చేస్తరు..

ధరణితో ప్రతి ఒక్కరి భూమికి సంబంధించిన వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ధరణిని తీసేసి.. చేత్తో రాసే పని పెట్టుకుంటే భూములన్నీ కిందమీద చేస్తరు. అధికారులు డబ్బులకు ఆశపడి ఒకరి భూమిని వేరొకరి పేరిట రాస్తరు. దీంతో భూమి అమ్మాలన్నా, కొనాలన్నా చాలా ఇబ్బందులు ఎదరుర్కోవాల్సి ఉంటుంది. మన భూములకు గ్యారంటీ ఉండదు.

**-రంజిత్‌కుమార్, రైతు, అక్బర్‌నగర్, రుద్రూర్ మండలం**



## ధరణిని తీసేస్తే రోజూ భూమి పంచాయితీలే..

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ తీసేస్తామంటున్నారు. ధరణితో వారికి వచ్చిన సమస్య ఏమిటో అర్థం కావడం లేదు. భూములన్నీ బీఆర్ఎస్ సర్కారు పకడ్బందీగా ఆన్‌లైన్ చేసింది. ఎలాంటి గొడవలూ లేవు. కాంగ్రెస్ వస్తే ఇక రోజూ భూమి పంచాయతీలే. పట్టాలన్నీ గోల్‌మాల్ చేసేస్తారు. నా భూమి.. నీ భూమి అని రైతులు కొట్టుకొని సావాలె. రిజిస్ట్రేషన్ కోసం నెలల తరబడి ఆఫీసులు, అధికారుల చుట్టూ తిరగాలె. బీఆర్ఎస్ సర్కారు తెచ్చిన ధరణి పోర్టల్‌తో.. రైతులు ఎవడి కాళ్లూ పట్టుకునే పనిలేకుండానే దర్జాగా పట్టా చేసుకుంటున్నడు.

**-బాలరాజు, రైతు, రుద్రూర్**

